


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం 24 అక్టోబర్ 2025


## ఘనంగా కార్తీక మాసం

# పూజలు ప్రారంభం



**-ఆలయాల్లో కార్తీక సందడి**

**-శివాలయాల్లో ప్రత్యేక పూజలు**

**-అయ్యప్ప స్వామి దీక్ష స్వీకరించిన భక్తులు**



**వైరా సూర్య ఆర్సీ :-**

కార్తీక మాసం బుధవారం ప్రారంభం కాగా మొదటి రోజే వైరా పట్టణంలో శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం స్వయంభు శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయం పల్లిపాడు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం పాత శివాలయం లో కార్తీక సందడి మొదలైంది. శంభు లింగేశ్వర స్వామి ఆలయం పాత శివాల యంలో భక్తులు తెల్లవారుజామున నాలుగు గంటల నుండి బారులు తీరారు ఈ సమయంలో కార్తీకదీపం సైతం వెలిగిం చారు కార్తీక మాసం నెల రోజులు పాటు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు కార్తీకమాసం ఒక రోజుకు ఒక్కొక్క విశేషం ఉంది చాలామంది భక్తులు రోజు ఉపవాసం ఉంటూ సాయంత్రం నక్షత్ర దర్శనం అయ్యాక విరమిస్తారు ఈనెల నాగుల చవితి తో పాటు సోమవారం ఆలయాల్లో భక్తులతో కిటకిటలాడుతాయి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు అభిషేకాలు సైతం నిర్వహిస్తారు మహిళా భక్తులు తమ ఇళ్లల్లో తులసి కోట దగ్గర దగ్గర దీపాలు వెలిగించి అనంతరం తెల్లవారు జామునే ఆలయాలకు చేరుకుని శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు కార్తీక మాసం ప్రారంభం బుధవారం కావడంతో

2లో

# హాస్టల్ బాలికల అవస్థలు

**-సమస్యల వలయంలో బాలికల హాస్టల్**

**- బాలికలు అంటే అంత చులకనా...**

**-టేకులపల్లి మోడల్ స్కూల్ విద్యార్థునుల ఆవేదన**

**-పురుష ఆర్ఎంపితో వైద్యం**

2లో

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....




## పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో పోలీస్ కమిషనర్ బేటి



2లో

## మట్టా రాగమయి దయానంద్ సారధ్యంలో

# నిరుద్యోగులకు బంపర్ ఆఫర్

**-ఈనెల 26న మెగా జాబ్ మేళా**

**-50కి పైగా కంపెనీలు**

**-3000 పైగా ఉద్యోగ అవకాశాలు**



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:**

సత్తుపల్లి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దంపతులు గోల్డెన్ ఛాన్స్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఉద్యోగ వేటలో సుదూర ప్రాంతాలకు వెళ్లి అనేక ఇబ్బందులకు పడుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మట్టా దయానంద్ చొరవతో సింగరేణి కాలరీస్ సహకారంతో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సారధ్యంలో 50 కి పైగా ప్రవేట్ సంస్థలను

2లో

## 2026 ఖరీఫ్ నాటికి సారునీరు అందేలా

# సీతారామ పాలేరు కెనాల్ పనులు పూర్తి చేయాలి.....

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

2026 ఖరీఫ్ సీజన్ నాటికి సారునీరు అందించే విధంగా ప్రణాళికతో సీతారామ పాలేరు కెనాల్ టన్నెల్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, తిరుమలాయపాలెం మండలంలోని బీరోలు, దమ్మాయిగూడెం లలో జరుగుతున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు 16వ ప్యాకేజీ లోని పాలేరు లింకు కెనాల్ టన్నెల్ పనులను గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2026 ఖరీఫ్ నాటికి గోదావరి, మున్నేరు జలాలను మన ప్రాంత రైతులు వినియోగించుకునే విధంగా చేపట్టిన ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణంలో ఎదురవుతున్న ఇబ్బందులను ఎప్పటి

2లో

## శ్రీ చైతన్య పాఠశాలలో ఇన్వెస్టిట్యూర్ వేడుకలు




**సూర్య ప్రతినిధి ఖమ్మం**

స్థానిక మమతా హాస్పిటల్ రోడ్ నందు గల శ్రీ చైతన్య ఒలంపియాడ్ పాఠశాలలో విద్యార్థుల ఎన్నికలు గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల వివిధ విభాగాలలో విజయం సాధించిన విద్యార్థులను ఇన్వెస్టిట్యూర్ వేడుకలలో బాధ్యతలు అప్పగి ంచారు. ముఖ్య అతిథిగా పోలీస్ ఇన్స్పెక్టర్

2లో

# హాస్టల్ బాలికల అవస్థలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



హాస్టల్ మౌలిక సదుపాయాలు, హాస్టల్ నిర్వహణ, బాలికలకు అవసరమయ్యే ప్రత్యేక సౌకర్యాలు భోజనం మెనూ సరిగా లేవని టేకులపల్లి మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థినులు రెండు రోజులుగా ఆందోళన చేపట్టారు. ఆడపిల్లలమైన మాకు కొన్ని ప్రత్యేక రోజులు ఉంటాయి. ఒకే వాష్ రూమ్ తో అవస్థలు పడుతున్నామని...అయినా మమ్మల్ని పట్టించుకోరా...?అని విషయం తెలుసుకొని హాస్టల్ వద్దకు పరిశీలకు వెళ్లిన ఎంఈఓ, విలేకరులు, ప్రత్యేక అధికారినితో హాస్టల్ బాలికలు కన్నీటి పర్యంతమై తమ అవస్థలను వెల్లడించారు. విషయానికి వస్తే పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలోని కార్పొరేట్ పరిధి పరిధిలో స్కూలు అనుబంధ బాలికల హాస్టల్ నిర్వహిస్తున్నారు. ప్రథమ, ద్వితీయ ఇంటర్ విద్యార్థులు హాస్టల్లో ఉంటూ విద్యని అభ్యసిస్తున్నారు. తమ హాస్టల్ లో మెనూ ప్రకారం భోజనం పెట్టడంలేదని... భోజనంలో పురుగులు వస్తున్నాయని హాస్టల్ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చెస్తూ వార్డన్, వంట మనుషులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని హాస్టల్ ఎదుట బైటంచారు. నీళ్ల సాంబారు, అన్నంలో పురుగులు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమని ప్రశ్నిస్తే తమను టార్గెట్ చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని బాలికలు వాపోతున్నారు. వారికి ఇష్టమైన వారిని ఒకలా.. ఇష్టం లేని వారిని మరోలా చూస్తున్నారని మాకు సమానత్వం కావాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. సిసి కెమెరాలు ఏర్పాటుకు నగదు రూపేనా ఫోన్పే ద్వారా రూ. 500/- 15 మంది వద్ద వసూలు చేశారని తెలిపారు. అలాగే దసరా మాములు అంటూ తమవద్ద నుండి రూ.100 తక్కువ కాకుండా వసూలు చేసారని వాపోయారు. సీసీ కెమెరాలు అని డబ్బులు ఎందుకు వసూలు చేశారు.. ప్రిన్సిపల్ కి చెల్లించటం ఏమిటని ఎంఈఓ సత్తెనపల్లి సత్యనారాయణ ప్రశ్నకు సీసీ కెమెరాకు డబ్బులు వసూలు చేసినది వాస్తవమేనని హాస్టల్ వార్డన్, కేర్ టేకర్ అరుణ బహిరంగంగానే అంగీకరించింది. తమ పిల్లల రక్షణ దృష్ట్యా విద్యార్థునుల తల్లిదండ్రులు స్వచ్ఛందంగానే సీసీ కెమెరా ఏర్పాటుకు చెల్లించారని వార్డెన్ అరుణ వివరణ ఇచ్చారు. వార్డన్, సిబ్బంది బానిసలుగా చూస్తున్నారని వార్డన్ ని, వంట చేసే సిబ్బందిని మార్చాలని మాకొద్దు ఈ వార్డన్ అంటూ బాలికలు ముక్తకంఠంతో నినాదాలతో చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు డబ్బులు వసూలు చేసి వారాలు గడిచినా ఇప్పటికీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోయింది. ఇంతే కాకుండా హాస్టల్లోని అనేక సమస్యలకు జవాబులు లేని ప్రశ్నలుగా మిగిలిపోయాయి. హాస్టల్ పూర్తి నిర్వహణకు మెయింటినెన్స్ ఎలివేన్స్, గ్యాస్, ఫ్రూట్స్, ఇతర పోషక ఆహార మెనూలకు అవసరమయ్యే నిధులు మంజూరు ఆలస్యం అవ్వడంతో సిబ్బంది ఖర్చులు భరించలేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలుస్తుంది. ఈ హాస్టల్ కు శాశ్వత వార్డెన్, కేర్ టేకర్, ఎస్ఓ లేరు. ఇన్చార్జి ఎస్ఓగా కేజీబీవీ ఎస్ ఓ సిహెచ్ వెంకటరమణ వివరణ కోరగా.. విద్యార్థులు తెలిపే వరకు తనకు తెలియదని అన్నారు. సీసీ కెమెరాలకు డబ్బులు వసూలు చేసిన సంగతి





నాకు తెలియదని అన్నారు. విద్యార్థునులను ఇబ్బంది పెడతారని భయపడుతుండగా పై అధికారులు వచ్చేవరకు ఈ రాత్రి మీ వద్దనే ఉంటానని బాలికలకు ఎస్ ఓ వెంకటరమణ ధైర్యాన్ని కల్పించారు. అధికారులు వచ్చి విచారించి వెళుతున్నారే కానీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని తమ సమస్యను తక్షణమే పరిష్కారం కావాలని ఆందోళన విరమించేది లేదని బాలికలు తేల్చి చెప్పారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థునులకు అండగా వారి సమస్యల పరిష్కారం అయ్యేవరకు విద్యార్థుల తరపున పోరాటాలు చేస్తామని నాయకులు జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, ఉపాధ్యక్షులు బెజవాడ సాయి శేషు, నియోజకవర్గం గర్ల్స్ కన్వీనర్ ఎస్కె పర్వీన్, మండల కార్యదర్శి భూక్య బాలాజీ, తెలిపారు. బాలికల హాస్టల్ లో పురుష ఆర్ఎంపి వైద్యుడితో చికిత్స అందిస్తున్నారని బాలికలు తెలపడం కోసం మెరుపు.

# 2026 ఖరీఫ్ నాటికి సారునీరు అందేలా సీతారామ పాలేరు కెనాల్ పనులు పూర్తి చేయాలి.....

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-పెండింగ్ భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి**

**-సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు 16వ ప్యాకేజీ పాలేరు లింకు కెనాల్ టన్నెల్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**మొదటిపేజీ తరువాయి**





కప్పుదు పరిష్కరిస్తూ పనులు వేగవంతంగా అయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 8.2 కిలోమీటర్ల సొరంగం తవ్వకం పనులకు గాను ప్రతిరోజు 24 మీటర్ల మేర పనులు చేపట్టి ఇప్పటి వరకు నాలుగు కిలోమీటర్ల పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన టన్నెల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా పోచారం వద్ద పెండింగ్ ఉన్న భూ సేకరణ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్ఇ యం. వెంకటేశ్వర్లు, డిఇ రమేష్ రెడ్డి, తిరుమలాయ పాలెం మండల తహసీల్దా విల్సన్, అధికారులు, పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఇన్వెస్టిట్యూర్ వేడుకలు

**మొదటిపేజీ తరువాయి**

కొప్పుల సాంబశివరావు విచ్చేసి ప్రతి ఒక్కరిలో నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చేసుకోవడం అవసరమని ఫలితంగా జీవితంలో అనేక విజయాలను సొంతం చేసుకోవచ్చు అని తెలిపారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ పాఠశాల ఎన్నికలలో గెలుపొందిన వారిని అభినందించారు. ప్రతి ఒక్కరూ సమాజం పట్ల అవగాహన పెంపొందించుకోవడం ముఖ్యమని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత ప్రమాణ స్వీకారం చేయించి క్రమశిక్షణ విద్యార్థుల హక్కులు విద్యాపరమైన సమస్యలు ఇంకా అనేక విషయాలపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ టి.యల్.యన్. శర్మ బ్యాడ్జీలను తొడిగి వారి బాధ్యతలను తెలియజేశారు. కార్యక్రమంలో స్కూల్స్ డి.జి.ఎం. చేతన్ మాధుర్, డీన్స్ కె.వి.ఆర్, నవీన్, ఎం సత్యనారాయణ, హరినాథ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు,

# ఘనంగా కార్తీక మాసం పూజలు ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి**



అయ్యప్పకు ఎంతో ఇష్టమైన రోజున శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రంలో సుమారు 400 మంది దీక్షలుతీసుకున్నారు అయ్యప్ప భక్తులతో క్షేత్రం కిటకిటలాడింది స్వామియే శరణమయ్యప్ప అంటూ నామస్మ రణతో అయ్యప్ప క్షేత్రం దద్దరిల్లింది. భక్తులకు వారి కుటుంబ సభ్యులకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది అయ్యప్ప స్వామి మాలధారులతో అయ్యప్ప స్వామి ఆలయం కిక్కిరిసిపోయింది. పాత శివాలయం అర్చకులు వేదమూర్తులు కేతముక్కలు సురేష్ శర్మ శాస్త్రి భక్తులకు పరమశివుడి అనుగ్రహం తెలియజేశారు కార్తీకమా సంలో పరమశివుడి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉంటుందని ఆయన దీవెనలతో ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని భక్తులను దీవించారు అభిషేకం అనంతరం భక్తులు శివయ్యను దర్శించు కుని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు కార్తీక మాసం ప్రారంభ సందర్భంగా ఆకాశదీపం వెలిగించి భక్తులు దర్శనమిచ్చేలా శివాలయంలో ఏర్పాటు చేశారు.

# మట్టా రాగమయి దయానంద్ సారధ్యంలో నిరుద్యోగులకు బంపర్ ఆఫర్

**మొదటిపేజీ తరువాయి**

తమ ముంగిట్లోకే తీసుకొచ్చి మూడు వేల ఉద్యోగాలకు ఎటువంటి రాత పరీక్షలు లేకుండా నేరుగా ఉపాధి కల్పించడానికి ఈనెల 26న మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. ఈ జాబ్ మేళా సత్తుపల్లి లోని వేంసూర్ రోడ్డులో ఉన్నటువంటి రాణి సెలబ్రేషన్స్ నందు ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతు ందని,ఈ మెగా జాబ్ మేళాలో పదవ తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ వరకు విద్యను అభ్యసించి,18 నుంచి 40 సంవత్సరాల వయసుగల యువతీ, యువకులే కాకుండా ట్రాన్స్ జెండర్ లు,దివ్యాంగులు కూడా తమ విద్యార్హత కు సంబంధించిన ధ్రువీకరణ పత్రాల తో పాటు జిరాక్స్ కాపీలతో ఈ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మట్టా రాగ మయి దయానంద్ నిరుద్యోగ యువతకు సూచించారు.

# పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో పోలీస్ కమిషనర్ బేటి

**మొదటిపేజీ తరువాయి**

పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. గురువారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో పోలీస్ కమిషనర్ గారు బేటి అయ్యారు . ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు వారి సమస్యలను వివరించారు. ప్రధానంగా ప్రభుత్వ కేటీయించిన ఇంటి స్థలం సంబంధించి సమస్యలపై విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన పోలీస్ కమిషనర్ ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పక్రీయ మొదలుపెట్టారని, త్వరలోనే సమస్యకు పరిష్కరం లభిస్తుందని తెలిపారు.

# అయ్యప్ప స్వాముల పీఠానికి వంట సామాగ్రి వితరణ..

### -సింగరేణి గ్రామంలో అయ్యప్ప స్వాముల దీక్షలు ప్రారంభం..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 23) కారేపల్లి గ్రామంలోని గంగమ్మ తల్లి ఆలయ సమీపంలోని కమ్యూనిటీ హాల్లో కారేపల్లి అయ్యప్ప భక్త బృందం ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పీఠం లో స్వాములకు నిత్య అన్నదానానికి అవసరమైన వంట సామాగ్రిని దాతలు గురువారం వితరణ చేశారు దాతలు అప్పల శేఖర్ -లక్ష్మి, కొరుప్రోలు శ్రీ రామారావు-సునంద, మొరిశెట్టి శంకర్ నారాయణ,సంద్రు సుధీర్,చిక్క శ్రీనివాస్ -త్రివేణి,ఖమ్మం శ్రీ సాయి బాలాజీ మెడికల్, సాయి లక్ష్మి మెడికల్స్, మహేశ్వర మెడికల్స్, ఇల్లందు యతేంద్రనాథ్- నీలిమ లు స్టవ్, వంట పాత్రలను ఇతర వంటకు అవసరమైన సామాన్లు అందించారు.కారేపల్లి హాతి ఎలక్ట్రికల్స్ ముఖిమ్ అబ్దుల్ , ఓరుగంటి రాజులు 10 కుర్చీలను వితరణ చేశారు. సింగరేణి గ్రామంలో



ప్రారంభమైన అయ్యప్ప స్వాముల దీక్షలు..సింగరేణి గ్రామంలోని గంగమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలోని కమ్యూనిటీ హాల్ లో గురువారం అయ్యప్ప దీక్షాదారులు పీఠం ఏర్పాటు చేసి మండల దీక్షను ప్రారంభించారు.

27 మంది అయ్యప్ప భక్తులు అయ్యప్ప మాలలు ధరించి పీఠం వద్ద పూజా కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అర్చక ులు నాగసాయి శర్మ గురు స్వాములు గుగులోత్ రాందాస్,కేతిమాల శీను,సంగు సాయి, పాలిక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చర్ల చెక్ పోస్ట్‌లో పత్తి తేమ మిషన్ ఏర్పాటు...

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 23)ఇల్లందు మార్కెట్ కమిటీ పరిధి లోని ముచ్చర్ల చెక్ పోస్ట్ వద్ద పత్తి తేమ శాతం కొలుచు మిషన్ ఏర్పాటు చేసినట్లు ఇల్లందు మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి పత్తి రైతుల సౌకర్యార్థం ముచ్చర్ల చెక్ పోస్ట్ నందు ఏర్పాటు చేసిన మార్చర్ మీటర్ ను ఆయన గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సీసీఐ లో పత్తి అమ్మటానికి వెళ్ళు రైతులు పత్తి తేమ శాతంను ముచ్చర్ల చెక్ పోస్ట్ వద్ద తనిఖీ చేసుకోవచ్చున్నారు.తేమ శాతం వచ్చిన తర్వాతనే సిసిఐ కేంద్రానికి పత్తిని తీసుకువెళ్లాలని ఆయన కోరారు.

# చిన్నారులను ఆశీర్వదించిన సూరంపల్లి



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

పుష్పల అలంకరణ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొణిజర్ల గ్రామ మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు చిన్నారులైన చల్లా భార్గవి,జస్వంత్ లను ఆశీర్వదించారు.మండల పరిధిలోని లింగగూడెం పంచాయతీ బస్వాపురం గ్రామానికిచేందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా జయ కృష్ణ అనూషాల దంపతుల కుమార్తె కుమారుడు పుష్పాల ంకరణ వేడుక పంచుకట్టు వేడుక కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహి ంచారు.ఈ కార్యక్రానికి పైన తెలిపిన నాయకులు చిన్నారులకు స్వీట్స్ తినిపించి అక్షింతలు వేసి నిండా నూరేళ్లు చల్లగా జీవించాలని ఆశీర్వదిం చారు.ఈ కార్యక్రమంలో తూము అప్పారావు, కొనకంచి మోషే,నల్లమోతు లక్ష్మయ్య, తాటిపల్లి శ్రీనివాసరావు,చల్లా బాబు, నాగరాజు,భాస్కర్ చింతల ఎల్లయ్య, హనుమంతరావు,తాటిపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పంట భీమ ఇచ్చి రైతులను ఆదుకోవాలి...

### -రైతు సమస్యలపై 27 న చేసే ధర్నాను విజయవంతం చేయండి.. తాళ్లపల్లి

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



వర్షాకాల సీజన్ ప్రారంభం నుండి అధిక వర్షాలు కురవడం వల్ల అనేక పంటలకు నష్టం వాటిల్లిందని పంటల భీమా పథకం ద్వారా రైతుల ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాడేపల్లి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వర్షాల వల్ల పెసర,పత్తి పంట ఆశించినంత దిగుబడి రాక సగానికి సగ%శీ% పడిపోయి రైతులు బాద పడుతున్నారని మండల పరిధిలోని చిన్నగోపతి గ్రామంలో నష్టపోయిన ప్రతి పంటలను ఆయన మండల కమిటీ సభ్యులు,రైతులతో కలిసి గురువారం పరిశీలించారు.రైతులతో కలిసి పరిశీలించిన తను పెట్టుబడి వివరాలు పంట దిగుబడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దిగుబడి లేక రైతులు బాగా నష్టపోయారని దిగుబడి వచ్చిన పెసలను మార్క్ పేట ద్వారా కొనుగోలు చేయకపోవడంతో రైతులు బాగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా రైతుల చేతిలో ఉన్నప్పుడు సిసి ద్వారా కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సరైన సమయాల్లో ముందుకు రావట్లేదని రైతులు విక్రయించిన తర్వాత మాత్రమే ప్రభుత్వం ఆలోచిస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా సీసీఐ ద్వారా కింటాకు 12,000 ఇవ్వాలని అంతే కాకుండా పంట బీమా ఇవ్వాలని, విక్రయించిన యాసంగి వడ్ల బోనసను వెంటనే ప్రభుత్వం విడుదల చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యలపై ఈనెల 27వ తేదీన మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని రైతుల ఐక్యతను సాటాలని ఆయన కోరారు. పంటల పరిశీలించిన వారిలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బోయినపల్లి శ్రీనివాసరావు, గొల్ల మాల యోహాన్ లింగాల డేవిడ్, రైతులు బండారు వీరభద్రం, సత్యనారాయణ, పుల్లారావు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# 2020 సం"సాదా బైనమా దరఖాస్తుల స్వీకరణ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



పెనుబల్లి మండల పరిధిలోని గ్రామాలలోని రైతులు 2020 సంవత్సరంలో మీసేవ ద్వారా సాదా బైనమాకు అప్లై చేసి ఉన్నారు. అప్లై చేసిన దరఖాసు ్తలను తహసిల్దార్ కార్యాలయం నందు కొంతమంది రైతులు సమర్పించి ఉండలేదు. దరఖా స్తులు తమ వద్దనే ఉంచుకున్నారు. అట్టివారు పెనుబల్లి రైతు వేదిక నందు 9:30 గంటల నుండి రైతు వేదిక నందు గ్రామ పాలన అధికారులు అందుబాటులో ఉంటారని వారికి దరఖాస్తులు అందజేయాలని తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. అలాగే భూమిని అమ్మి, కొన్న రైతులకు నోటీసులు తయారు చేయడం జరిగిందని నోటీసులను అందుకోవాలని ఆయన ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# దళితులపై వివక్ష ఇంకెన్నాళ్లు...

### -గౌరవం లేకుండా దహన సంస్కారాలు...

### -కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు పాపిట్ల సత్యనారాయణ...

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**




ఖమ్మం రూరల్78 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో దళితులపై వివక్ష ఇంకెన్నాళ్లు కొనసాగుతుందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఎస్ )రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల సత్యనారాయణ అన్నారు.మండలంలోని ఎం.వెంకటాయపాలెం గ్రామంలో 600 దళిత కుటుంబాలకు స్మశాన వాటిక లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ కేవీపీఎస్ ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం రూరల్ తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పాపిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ...గతంలో దళితులకు ఉన్న స్మశాన వాటిక స్థలంలో నుంచి కోదాడ-కురవి జాతీయ రహదారి వెళ్లడంతో స్మశాన వాటిక మొత్తం రహదారిలోకి వెళ్లిందన్నారు.గ్రామంలోని 396లో 4 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదని,దానిలో రెండు ఎకరాలను దళితుల స్మశాన వాటిక కోసం కేటాయించాలని చెప్పులు అరిగేలా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సమాజంలో అవమానంగా చూడబడుతున్న దళితులు,కనీసం చనిపోయిన తర్వాతనైనా ఆత్మగౌరవంతో దహన సంస్కారాలు గౌరవంగా నిర్ణయించాలనుకుంటే స్థలం లేక చావులో కూడా వివక్ష ఎదురవుతుందని గద్గద స్వరంతో తెలిపారు.జీవించి ఉన్నప్పుడు వివక్షను ఎదుర్కొని, మరణించిన తర్వాత కూడా అంత్యక్రియలు నిర్వహించేందుకు స్థలం లేకపోవడంతో వివక్ష ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.రెవెన్యూ,జిల్లా ఉన్నతాధికారులు స్పందించి దళితులకు స్మశాన వాటిక కేటాయించకపోతే తహశీల్దార్,ఆర్డీవో,కలెక్టర్ కార్యాలయాలను, మంత్రుల ఇళ్లను కేవీపీఎస్ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు.వినతి పత్రాన్ని స్వీకరించిన ఖమ్మం రూరల్ తహశీల్దార్ రాం ప్రసాద్ సానుకూలంగా స్పందిస్తూ సున్నితమైన అంశాన్ని త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు.విషయాన్ని వెంటనే ఉన్నతాధికారులకు తెలియ జేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి పగిడిపల్లి వెంకట్రావు,సంఘం నాయకులు ఏపూరి వరకుమార్,వడ్లమూడి పవన్,గుర్రం మాధవరావు,అయిలపోగు రామనాథం,పంగా వెంకటేశ్వర్లు,వడ్లమూడి మల్లయ్య,పాపిట్ల సుధాకర్,బొబ్బిళ్ళ చందర్ రావు,వడ్లమూడి ముత్తయ్య,గుర్రం యుగేందర్ తదితరులు పాల్గొన్నారు...

# జే.వి.ఆర్ ఓ.సి లో సైబర్ దొంగతనాలపై అవగాహన సదస్సు

## – సైబర్ దొంగతనాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి: ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** కోల్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న"సైబర్ జాగ్రత్ భారత్" దశ2 కార్యక్రమాన్ని గురువారం జలగం వెంగళ రావు ఉపరితల గని కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ దొంగతనాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, కష్టపడి సంపాదించుకున్న ధనాన్ని సైబర్ దొంగల చేతులకు అప్పగించకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.అనంతరం సైబర్ క్రైమ్ నివారణ నిపుణులు జి.రామ్ కుమార్ రావు(సి.ఐ.ఎస్.ఓ), ఎం.శ్రీనివాసరావు(డీ.జీ.ఎం, ఐటీ),నానఫర్నవాస్(మేనేజర్, ఐటి)లు సాధారణంగా సైబర్ క్రైమ్ కు గురయ్యే కారణాలు వాటి నివారణకు చేపట్టవలసిన అంశాలను డిజిటల్ బోర్డుపై వివరించారు.అనంతరం సైబర్ నేరాలపై నిపుణులు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన కార్మికులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి ఐ.టి అధికారిని శేషాశ్రీ, జే.వి.ఆర్ ఓ.సి సంక్షేమ అధికారి దేవదాసు, జే.వి.ఆర్, కిష్టారం ఓ.సీ ల కార్యాలయ సిబ్బంది,కార్మిక సిబ్బంది పాల్గొన్నారు.






# వృత్తి నైపుణ్య శిక్షణా సంస్థల నుండి దరఖాస్తుల ఆహ్వానం...

## -జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, -నవంబర్- 06 వరకు దరఖాస్తుల స్వీకరణ

**ఖమ్మం (సూర్య బ్యూరో):** తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, అర్హులైన మైనారిటీల కొరకు వివిధ రంగాలలో వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఉద్యోగ కల్పన కొరకు వృత్తి శిక్షణ సంస్థలను (ట్రైనింగ్ పార్ట్ నర్)లుగా నియమించుటకు గవర్నమెంట్, జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థతో అనుసంధానం అయి ఉన్న వృత్తి శిక్షణ సంస్థల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎండి. ముజాహిద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.వృత్తి శిక్షణ సంస్థల రిజిస్ట్రేషన్, జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థతో అనుసంధానం కాపీలు, గడచిన 3 ఆర్థిక సంవత్సరాల ఇన్ కం ట్యాక్స్ రిటర్న్, ఆడిట్ రిపోర్ట్ లు, కేంద్ర/రాష్ట్ర ఏజెన్సీ ల నుండి గడచిన 3 సంవత్సరాల కాలానికి సంబంధించి పొందిన కోర్సు పూర్తి చేసిన సర్టిఫికెట్లు/వర్క్ ఆర్డర్ కాపీలు, గడచిన సంవత్సర కాలానికి సంబంధించి ఉద్యోగ కల్పన క్రింద ఉద్యోగం పొందిన వారి సంబంధిత ధృవ పత్రాలు/ బ్యాంక్ స్టేట్ మెంట్ లు దరఖాస్తుతో పాటు జతపరచాలని మైనారిటీ సంక్షేమ అధికారి అన్నారు.అర్హత గల వృత్తి శిక్షణ సంస్థలు, తమ దరఖాస్తులను వి. వెంకటాయపాలెం లోని కొత్త కలెక్టరేట్ ఆఫీస్ లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, రెండో అంతస్తు ఎస్-29 లో నవంబర్ 6వ తేదీ లోపు సమర్పించాలని, ఇతర వివరాలకు 9704003002 మొబైల్ నెంబర్ ను సంప్రదించాలని మైనారిటీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గోమాత రక్షణకు కట్టుదిట్టమైన చర్యలు అవసరం

## – బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

## – గోరక్షకులపై దాడులకు నిరసనగా కలెక్టర్‌కు వినతి



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** గోమాత సంరక్షణ కోసం ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, గోరక్షకులపై జరుగుతున్న దాడుల విషయంలో చట్టపరమైన చర్యలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెడ్చల్ జిల్లా ఘట్కేసర్ వద్ద గో రక్షకుడు సోను (ప్రశాంత్)పై ఎంఐఎం గుండాలు తుపాకీ కాల్పులు జరిపిన ఘటనకు వ్యతిరేకంగా గోరక్షకులపై జరిగిన దాడికి నిరసనగా గురువారం ఖమ్మం కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ గోమాత మన సాంప్రదాయానికి, జీవన విధానానికి ప్రతీక అని పేర్కొన్నారు. గోరక్షకులు సమాజ సేవలో నిమగ్నమై ఉంటే, వారిపై జరుగుతున్న దాడులు గో సంస్కృతిని దెబ్బతీసే విధంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. "ప్రభుత్వం తక్షణమే స్పందించి, గోరక్షకుల భద్రతకు చట్ట పరిరక్షణ కల్పించాలి. గోరక్షకులపై దాడులు తక్షణమే ఆగాలి," అని ఆయన డిమాండ్ చేశారు.

గోవుల అక్రమ రవాణా, హత్యలు, వ్యాపారాలు సమాజంలో శాంతి-వ్యవస్థకు ముప్పుగా మారుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో, జిల్లా స్థాయిలో తక్షణమే గో సంరక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని, గోరక్షకుల భద్రతపై ప్రత్యేక నిఘా పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా పరిధిలో ఉన్న రవాణా మార్గాలు, మార్కెట్లపై ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేసి, చట్టాలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా గోశాలల నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. పశుసంవర్ధక శాఖ ద్వారా గోశాలలకు మేత, నీరు, వైద్య సేవలు వంటి ప్రాథమిక సదుపాయాలను తప్పనిసరిగా అందించాలని కోరారు. "గోమాతను రక్షించడం కేవలం ధార్మిక బాధ్యత కాదు, అది మన సంస్కృతీ, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన సామాజిక కర్తవ్యం. కాబట్టి, ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి," అని ఆయన స్పష్టం చేశారు.ఐతే దాడుల సంఘటనలపై పోలీసు అధికారులు సమగ్ర విచారణ జరిపి, దోషులను కఠినంగా శిక్షించాలని, బాధితులకు వైద్య సహాయం, రక్షణ ఇవ్వాలని కూడా బీజేపీ నాయకులు కోరారు.

బీజేపీ నేతల వినతిని స్వీకరించిన జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, గో సంరక్షణకు సంబంధించిన అంశాలను సమీక్షించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లగట్టు ప్రవీణ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్లు బండారు నరేష్, నున్న రవికుమార్, సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు రైతులు గాలికుంటు టీకాలు తప్పకుండా వేయించాలి

## – జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిడాక్టర్ బి శ్రీనివాసరావు.



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్** మండల పరిధిలోని పింజరమడుగు గ్రామంలో మండల పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ నాగులు ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా పశ సమర్ధక శాఖ అధికారి బి శ్రీనివాసరావు మాటా ల్డుతూ రైతులు తమ పశువులకు తప్పకుండా గాలికుంటు టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో పశు వ్యాధి నిర్ధారణ అధికారి డాక్టర్ అరుణ పశువులకు రక్త నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డాక్టర్లు శిరీష వంశీ. గోపాలమిత్రలు జానీ ధర్మా లక్ష్మయ్య గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# వేమన శతక పుస్తక పంపిణీ ప్రారంభించిన ఆషా అధ్యక్షులు దయానంద్



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** ఆషా స్వచ్ఛంద సంస్థ ప్రచురించిన వేమన శతక పుస్తకాలను ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పంపిణీ చేసారు. గురువారం సత్తుపల్లి లో జరిగిన ఈ కార్యక్రమంలో దయానంద్ మాట్లాడుతూ ఆషా సంస్థ ఆధ్వర్యంలో రెండు వేల వేమన శతక పుస్తకాలను ప్రచురించినట్లు తెలిపారు.సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో గల అన్ని మండలాలకు ఈ పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా అందచేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు వంద పద్యాలు నేర్చుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు మాట్లాడుతూ మాతృభాష అభివృద్ధికి వేమన పద్యాలు ఎంతగానో ఉపాయోగపడతాయని వివరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సాదాబైనమాలకు లైన్ క్లియర్

## - చిగురించిన ఏజెన్సీ రైతుల ఆశలు.

## -పాస్ పుస్తకాలు వస్తాయని రైతుల్లో ఆనందం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సాదా బైనమాకు దారులు తెరుచుకున్నాయి. ఐదేళ్ల తర్వాత తమ భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు వస్తాయని రైతుల ముఖాల్లో ఆనందం వెల్లులి విరుస్తుంది. రెవెన్యూ అధికారులు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేసేందుకు కార్యచరణ రూపొందించి ప్రారంభించారు. 2020 సంవత్సరంలో మీసేవ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న దరఖాస్తులు సమర్పించని వారు ఈనెల 24వ తేదీన పెనుబల్లి రైతు వేదిక వద్ద గ్రామ పాలన అధికారులకు అందజేయాలని తహసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాదా బైనమా ప్రక్రియను శ్రీకారం చుట్టింది. చట్టపరమైన అడ్డంకులు అధికమించి భూభారతి చట్టం ద్వారా సాదా పైన మా అగ్రిమెంట్లకు లైన్ క్లియర్ చేసింది. కాగితాలపై కొనుగోలు అగ్రిమెంట్లు రాసుకున్న భూములకు 2017 - 18 ఎటువంటి రుసుము లేకుండా రిజిస్ట్రేషన్లు జరిగాయి. భూభారతి చట్టం ద్వారా దశాబ్దాల క్రితం కొన్న భూములకు సాదా బైనమా క్లియరెన్స్ తో మోక్షం లభించింది. పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా, రైతు బీమా, పంట రుణాలు పొందుతున్నారు. పెనుబల్లి మండలం సుమారు 5 వేలు మంది






రైతులు ఉన్నారు. ధరణి భూ చట్టంలో సాదా బైనమాలకు అవకాశం లేకపోవడంతో ప్రభుత్వం పాస్ పుస్తకాలు మంజూరు చేయలేకపోయింది. 2020 దరఖాస్తులను సమర్పించాలని రెవెన్యూ అధికారులు ప్రకటించడంతో వాసు పుస్తకాలు పొందవచ్చునని రైతుల్లో ఆశలు రేకెత్తించింది. కొనుగోలు అమ్మకం దారులకు నోటీసులు జారీ చేసామని నోటీసులు తీసుకోవాలని పరిశీలన అనంతరం పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేస్తామని పెనుబల్లి మండల తహసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ తెలియజేశారు. మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు దరఖాస్తులను అందించేందుకు కొంత సమయం ఉంటే బాగుండేదని ఒక్కరోజు వ్యవధిలో దరఖాస్తులు సమర్పించుట ఇబ్బందికరంగా మారిందని కొందరు రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఇల్లందు మార్కెట్ కమిటీ వారిచే పత్తిలో తేమ చూసే మిషన్ ఏర్పాటు




**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి పత్తి రైతుల సౌకర్యార్థం ఇల్లందు మార్కెట్ కమిటీ అధీనంలో గల ముచ్చర్ల చెక్ పోస్ట్ నందు పత్తి లో తేమశాతం తెలుసుకునే ఏర్పాటు చేయడం జరిగింది.సీసీఐ లో పత్తి అమ్ముకొనుటకు వేళ్ళు రైతుల తమ పత్తి తేమ శాతం ఇక్కడ చూసుకుని సీసీఐ లో పత్తి అమ్ముకొవాలనికోరారు.

# బదిలీపై వెళ్తున్న సొసైటీ సెక్రటరీ వెంకటేశ్వర్లకు సన్మానం



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** మండలం పరిధిలోమొలుగుమాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సెక్రటరీగా పనిచేస్తున్న వి. వెంకటేశ్వర్లు బదిలీపై వెళ్తున్న సందర్భంగా సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి మదన్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘ పాలకమండలి, సిబ్బంది గురువారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా డిసీసీబీ డైరెక్టర్ ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మదన్ రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వర్లు సెక్రటరీగా రైతులకు అందుబాటులో ఉండి సహకార సంఘ అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించారని తెలిపారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మునగంటి కృష్ణ కూడా సహకార సంఘ బలోపేతానికి,రైతులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెనావోలు డిసిసిబి బ్యాంక్ మేనేజర్ రాంబాబు,సొసైటీ ఉపాధ్యక్షులు రత్నాల రెడ్డి,సొసైటీ చైర్మన్లు శీలం అక్కిరెడ్డి,కుడుమల మధుసూదన్ రెడ్డి,వివి అప్పారావు,ఐలూరి నాగిరెడ్డి,యరమల వెంకటరెడ్డి,శీలం శ్రీనివాసరెడ్డి,ఘంటా తిరపతమ్మ,కొత్తపల్లి ప్రశాంత్,సెక్రటరీ లు రామిశెట్టి ఏసుబాబు, బొగ్గుల శివారెడ్డి, మోహనరావు,వీరారెడ్డి, పాలకవర్గం సభ్యులు,రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని గ్రామ ప్రజల డిమాండ్

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న భూక్య కేశ్యా ను అక్రమంగా సస్పెండ్ చేయడంపై గ్రామ ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థుల ప్రకారం భూక్య కేశ్య ఒక క్రమశిక్షణ గల, విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేసే నిజాయితీ గల ఉపాధ్యాయుడు కాగా, ఎటువంటి తప్పు లేకుండా నిరాధార ఆరోపణలతో సస్పెండ్ చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ఎర్రగడ్డ గ్రామంలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచడంలో కేశ్యా కీలక పాత్ర పోషించారని, పాఠశాల నిర్వహణలో ఎప్పుడూ బాధ్యతగా వ్యవహరించారని తెలిపారు. కొందరు వ్యక్తులు వ్యక్తిగత దురుద్దేశ్యాలతో దూరప్రచారం చేసి ఆయనపై తప్పుడు ఆరోపణలు మోపి సస్పెన్షన్‌కు గురిచేశారని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ



చర్యతో పాఠశాలలో విద్యా వాతావరణం దెబ్బతిన్నదని, విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారని తల్లిదండ్రులు తెలిపారు. మంచి ఉపాధ్యాయుడిని ఇలా అన్యాయంగా విధుల నుండి తొలగించడం వల్ల పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేసి భూక్య కేశ్యా ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు కలసి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. గ్రామ ప్రజలు ఒక మంచి ఉపాధ్యాయుడిపై జరిగే అన్యాయానికి తాము ఊరుకోమని స్పష్టం చేశారు.




# ఉపాధ్యాయులపెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

## -పి ఆర్ టి యు కామేపల్లి



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

గత కొన్నిళ్ళుగా పెండింగ్ లో డి ఏ లు ,మెడికల్ బిల్లులు ,సరెండర్ లీవ్ బిల్లులు ,జీపీఫ్. బిల్లులను వెంటనే మంజూరు చేయాలని పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు లు గుడిపూడి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. తెలంగాణలో ఉద్యోగ ,ఉపాధ్యాయుల సంబంధించిన అనేక బిల్లులు ,డి ఏ లు పెండింగ్ ఉన్నాయని ,దశలవారీగా వాటి నన్నిటిని మంజూరు చేయాలని ,అదే విధంగా తెలంగాణ లోని ఉద్యోగ ,ఉపాధ్యాయ లకు సంబంధించిన ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈ హెచ్ ఎస్ ) కు విధి విధానాలు రూపొందించి ఉద్యోగ ఉపాధ్యాయులందరినీ వర్తించేలా వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు పి రాములు ,టి వెంకన్న నాయకులు ఎన్ వెంకన్న మురళీధర్ రెడ్డి, హరిప్రసాద్ ఎల్ బాలాజీ, జె జైబా, వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,మూన్య ,సత్యం,డి మాలిక, సునీత, గంగ, మాదవి ,ఎయం. భవాని ,హరికృష్ణ ,సంతోష్ రాజ్ రవి ,శివ తదితరులు పాల్గొన్నారు.

# 15 రోజులలో రెవెన్యూ సదస్సుల దరఖాస్తులను పరిష్కరించాలి...



**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-తిరస్కరించే ప్రతి దరఖాస్తుకు కారణాలతో రిపోర్ట్ ఉండాలి**
**-నిబంధనల ప్రకారం సాదా బైనమా దరఖాస్తులను పరిశీలించాలి**
**-విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు**
**-సానుకూల చర్చల ద్వారా అభివృద్ధి పనులకు భూసేకరణ పూర్తి చేయాలి**
**-రెవెన్యూ శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

పెండింగ్ ఉన్న రెవెన్యూ సదస్సు దరఖాస్తులను 15 రోజులలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి రెవెన్యూ అధికారులతో సమీక్షించారు.రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, సాదా బైనామా, భూ భారతి, సెక్షన్ 22 ఏ1, భూ సేకరణ, ప్రభుత్వ భూముల సంరక్షణ, మీసేవ సర్టిఫికెట్లు, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తుల వంటి వివిధ అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ పని తీరు ఆధారంగా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, రోజు వారి వ్యవహారాలలో పౌరులతో నేరుగా మనకు సంబంధాలు ఉంటాయని అన్నారు. జిల్లాలో రెవెన్యూ శాఖ పనితీరు సంతృప్తికరంగా లేదని, సిబ్బంది పనితీరు చాలా వరకు ఇంప్రూవ్ కావాల్సి ఉన్నదని, రాబోయే 15 రోజులలో స్పష్టమైన మార్పు కనిపించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సుల ద్వారా ఖమ్మం డివిజన్ పరిధిలో సాదా బైనామా మినహాయించి వచ్చిన దరఖాస్తులు 4 నెలలు గడిచిన తర్వాత కూడా ఖమ్మం డివిజన్, కల్లూరు డివిజన్ పరిధిలో ఇంకనూ పెండింగ్ ఉండటానికి గల కారణాలను కలెక్టర్ మండలాల వారీగా ఆరా తీశారు. జిల్లాలో ఆమోదించిన దరఖాస్తులలో కొన్ని దరఖాస్తులు మాత్రమే భూ భారతిలో అప్ డేట్ కావడం పట్ల కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ సదస్సుల తర్వాత రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది విధుల పట్ల తీవ్ర అలసత్వంగా వ్యవహరిస్తున్నారని, పని చేయడం ఇష్టం లేని పక్షంలో సెలవుపై వెళ్లాలని, అనవసరంగా ప్రజలను ఎదురు చూసేలా చేయవద్దని కలెక్టర్ తెలిపారు. అటవీ - రెవెన్యూ శాఖ వివాదాస్పద భూములకు సంబంధించిన దరఖాస్తులను ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చి సర్వే చేయించి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు. ప్రతి మండలంలో తిరస్కరించిన దరఖాస్తులు, దానికి గల కారణాలను తెలియజేస్తూ రిపోర్ట్ అందించాలని కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు. ర్యాండెంగా తిరస్కరించిన దరఖాస్తు లను క్రాస్ చెక్ చేయడం జరుగుతుందని, అనవసరంగా రెవెన్యూ సదస్సు దరఖాస్తులు తిరస్కరించినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నూతన అసైన్మెంట్ కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హత ఉన్న వారిని ఎంపిక చేసి అసైన్మెంట్ కమిటీకి పంపాలని అన్నారు. పెండింగ్ ఉన్న రెవెన్యూ సదస్సు దరఖాస్తులను 15 రోజులలో పరిష్కరించడంతో పాటు ఆమోదించిన దరఖాస్తుల వివరాలను పూర్తి స్థాయిలో భూ భారతి పోర్టల్ లో 100 శాతం అప్ డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులకు 100 శాతం నోటీస్ జనరేట్ చేయాలని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం సాదా బైనమా దరఖాస్తులను ఎటువంటి తప్పిదాలు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. సాదా బైనమా దరఖాస్తులలో ఏదైనా అక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. మండలంలో తహసిల్దార్ కార్యాలయం పరిధిలో ఏ సిబ్బంది కూడా తప్పు చేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత తహసిల్దార్ పై ఉంటుందని కలెక్టర్ తెలిపారు. తహసిల్దార్, ఆర్డీవో స్థాయిలో పెండింగ్ ఉన్న భూ భారతి దరఖాస్తులను 15 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం, జవహార్ ఎత్తిపోతల పథకం, ఎస్సారెస్పీ స్టేజి 2 వంటి నీటిపారుదల ప్రాజెక్టు పనుల భూ సేకరణ పై కలెక్టర్ చర్చించారు. పెండింగ్ ఎంజాయ్ మెంట్ సర్వే వేగంగా పూర్తి చేయాలని, మెరుగైన పరిహారం అందుతుందని రైతులను ఒప్పించి సర్వే పూర్తయ్యేలా చూడాలని అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకం ప్యాకేజీ 13 పనులు పూర్తి కావడం చాలా కీలకమని, దీనికి సంబంధించి పెండింగ్ భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, రైతులతో సానుకూలంగా చర్చించి వారికి మెరుగైన పరిహారం అందించి భూ సేకరణ జరిగేలా చూడాలని అన్నారు. ఇరిగేషన్ పనులకు సంబంధించి అవసరమైన భూ సర్వే పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. భూ సర్వే పనులు పెండింగ్ ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తహసిల్దార్ సంబంధిత మండల సర్వేయర్ తో సమన్వయం చేసుకోవాలని అన్నారు. 15 రోజులలో పెండింగ్ సర్వే పనులు పూర్తి కావాలని అన్నారు.





మీ సేవా సర్టిఫికెట్ లను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు సకాలంలో జారీ చేయాలని, ప్రజలు తమ జనన, ఆదాయ, కుల ధృవీకరణ, నివాస, డెత్ ఇతర మీ సేవా సర్టిఫికెట్ కోసం తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రావద్దని, ప్రతిరోజు మీ సేవా దరఖాస్తులను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని అన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ శాఖల వద్ద అందుబాటులో ఉన్న బడ్జెట్ ఆధారంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను డిస్పోజ్ చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ ఖమ్మం డివిజన్ పరిధిలో బడ్జెట్ ఉన్నప్పటికీ దరఖాస్తులు పెండింగ్ లో ఉండడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు.కల్లూరు డివిజన్ పరిధిలో బడ్జెట్ తక్కువగా వస్తుందని, దీనిపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తహసిల్దార్ కార్యాలయం పరిధిలో పెండింగ్ ఉన్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యేల సమయం తీసుకుని త్వరగా పంపిణీ చేయాలని అన్నారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తహసిల్దార్ తమ మండల పరిధిలో ఉన్న రిజిస్ట్రేషన్ ప్రోహిబిటెడ్ భూముల జాబితా వివరాలను సెక్షన్ 22 ఏ1 క్రింద నమోదు చేయాలని అన్నారు. రెవెన్యూ సరస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆమోదించిన దరఖాస్తులను ఆన్ లైన్ భూ భారతి పోర్టల్ లో ఇప్పటివరకు కొన్ని మాత్రమే దరఖాస్తులు మాత్రమే అప్ డేట్ చేశారని, మిగిలిన ఆమోదించిన దరఖాస్తులను వెంటనే ఆన్ లైన్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, సర్వే ల్యాండ్ రికార్డ్ ఏడి శ్రీనివాసులు, ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహా రావు, తహసిల్దార్ లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# -సిపిఐ శత వసంతాల సభ ఒక చారిత్రాత్మకం..బాగం

**-5 లక్షల మందితో బహిరంగ సభ... దండి రమేష్**




**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల పండుగను చారిత్రాత్మకమైన సభగా జరుపుకుందామని పార్టీ శ్రేణులకు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాగం.హేమంతురావు పిలుపునిచ్చారు.మండల కేంద్రంలోని దొండపాటి వెంకయ్య భవన్ లో గురువారం జరిగిన కొణిజర్ల మండల కౌన్సిల్ సమావేశంలో ముఖ్యాతిథులుగా బాగం హేమంతురావు,సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి దండి రమేష్ ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పేదల పక్షాన పోరాడి వారికి అండగా నిలిచామని అన్నారు.పార్టీ ముగింపు మహోత్సవాలను మన ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని,పార్టీ శ్రేణులు కూడా ఆ మహాసభను మరెన్నడు చూడని రీతిలో అంగరంగ వైభవంగా జరుపుకొని జయప్రదం చేద్దామని పిలుపునిచ్చారు.భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వం అని అటువంటి ఏకత్వాన్ని కాపాడటంలో భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రశ్రేణిలో ఉందన్నారు.కులాల కుంపట్లను మతాల చిచ్చులను రాజేద్దామని దేశ ప్రజల ఐకమత్యాన్ని చిన్నాభిన్నం చేద్దామని కొన్ని శక్తులు జాతీయస్థాయిలో మరికొన్ని శక్తులు ప్రాంతీయ స్థాయిలో ప్రయత్నం చేస్తున్నగాని కమ్యూనిస్టు పార్టీలు ప్రజాస్వామిక లౌకిక పార్టీలతో కలిసి చిచ్చు పెట్టే వారి చర్యలను ఎదుర్కొన్నారని గుర్తుచేశారు.సిపిఐ శత వసంతాల ముగింపు సందర్భంగా పార్టీ శ్రేణుల%శీ%దరు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి మహాసభకు రావలని కోరుతూ ఆహ్వానించాలని కోరారు. గ్రామ పార్టీ శాఖలు,ప్రజా సంఘాల బాధ్యులను కలుపుకొని ఐకమత్యంగా శతవసంతోత్సవాల ముగింపు సభను మరెన్నడు కనివిని రీతిలో ఒక చారిత్రాత్మక ఘట్టంగా చరిత్రలో మిగిలిపోయే విధంగా మనమందరం కలిసి పనిచేసి జయప్రదం చేయాలని కోరారు. ఖమ్మం జిల్లాను ఎర్ర సముద్రం తలపించే విధంగా కార్యకర్తలందరూ ఎర్రచొకాలతో,మహిళ కార్యకర్తలు ఎర్ర చీరలతో కవాతు జనసేవాదాల ఆధ్వర్యంలో లాంగ్ మార్చ్ నడుస్తుందని తెలిపారు. ఈ రెండు నెలల పాటు పార్టీ శ్రేణులన్నీ భారత కమ్యూనిస్టు పార్టీ యొక్క చారిత్రాత్మక విజయాలను ప్రజలకు వివరించాలని అన్నారు. నాటి నుండి నేటి వరకు పేదల కష్టాలను తొలగించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడి కార్మిక కర్షక సంక్షేమం కోసం అహర్నిశలు పోరాటాలు జరిపి అనేక విజయాలు సాధించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ప్రజలందరికీ ఆ విషయం తెలుసునని అన్నారు. ఈ సమావేశానికి బానోతు రమేష్ అధ్యక్షత వహించగా, జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు, దొండపాటి రమేష్, మండల కార్యదర్శి గడల భాస్కర్ రావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు మణిగ కోటేశ్వరావు , తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు,స్వర్ణ రమేష్ పాల్గొన్నారు.

# పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలి

**తహసిల్దార్ సి హెచ్ సుధాకర్**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని కామేపల్లి తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ అన్నారు. గురువారం పాత లింగాల కేజీవీబీ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. రికార్డులు స్టాకు పాఠశాల పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేశారు.



## మహిళ హక్కుల హరిస్తున్న పాలకులు

### –ఐద్వా రాష్ట్ర మహాసభలకు ప్రచారం

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 23)దేశంలో మహిళల హక్కులు రోజురోజుకు హరించుక పోతున్నాయని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ అవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఈనెల 25 నుండి 28వతేది వరకు జరగనున్న ఐద్వా జాతీయ మహాసభల విజయవంతంకు గురువారం కారేపల్లి మండలం కారేపల్లి క్రాస్ రోడ్, లింగంబంజర, ఉసిరికాయలపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మెరుగు రమణ మాట్లాడుతూ మహిళ రక్షణకు చట్టాలు ఉన్నా అగంతులకు పాలకులు కొమ్ముకాస్తుంటతో మహిళలకు రక్షణ కరువైందన్నారు. చట్ట సభలలో మహిళలకు రిజర్వేషన్ బిల్లుపై వామపక్షాలు మినహా మిగతా పార్టీలకు చిత్తశుద్ధి లేదన్నారు. బాలికలపై హింస పెరిగిందని, మహిళల అశ్లీల చిత్రీకరణ నిరోధం, మహిళా భద్రతకు కఠినమైన చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు. సామాజిక వ్యవస్థలో మార్పు రావాలని దానికి మహిళలు చైతన్యవంతులుగా పోరాడాలన్నారు. మొదటి సారి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నఐద్వా జాతీయ మహాసభలకు జాతీయ అధ్యక్ష కార్యదర్శులు శ్రీమతి టీచరు. మరియం దావలె, కోశాధికారి ఎస్ పుణ్యవతి, ఉపాధ్యక్షురాలు సుధాసుందరరామన్ వంటి జాతీయ నాయకులు హాజరవుతారన్నారు. మహాసభల విజయవంతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలనికోరారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు భూక్య లక్ష్మి, ఎల్లావుల శ్రావణి, బానోతు సరోజిని, మూడు అరుణ, మంగమ్మ, పద్మ, యశోదమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ వన్ విజేత డి.ఎస్.పి లక్ష్మీ సాహితీకి వేద పండితుల ఆశీర్వాదం

### –డీఎస్పీ నియామక పత్రం అందుకున్న లక్ష్మీ సాహితి

### –ఘనంగా సన్మానించిన డాక్టర్ కాప మురళీకృష్ణ లయన్స్ సభ్యులు



వైరా(సూర్య న్యూస్):– వైరా మండల పరిధిలోని స్నానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన సంగేపు లక్ష్మీసాహితి డీఎస్పీగా నియామకమయ్యారు లక్ష్మీ సాహితి ఇటీవల రాష్ట్ర డిఎస్పీ నియామక పత్రం అందుకున్నారు ఈ సందర్భంగా వైరాలోని శ్రీ సత్యసాయి వేద పాఠశాల నందు వైరా లయన్స్ క్లబ్ మరియు గ్రేట్ విజన్ క్లబ్బుల ఆధ్వర్యంలో ఘన సత్కారం ఏర్పాటు చేశారు.వేద పాఠశాల పండితులు దుర్భాకుల కుమారశర్మ అవధాని వేద మంత్రోచ్చరణతో సాహితీని ఆశీర్వదించారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి ముందుకెళ్లాలని దీవించారు అనంతరం వైరా లయన్స్ క్లబ్బుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డీఎస్పీ లక్ష్మీసాహితీని గురువారం ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ లయన్స్ సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ మారుమూల గ్రామానికి చెందిన విద్యార్థి లక్ష్మీసాహితి అంచలంచెలుగా ఎదిగి అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డీఎస్పీగా నియామకం కావడం గొప్ప విషయం అన్నారు ప్రణాళిక బద్ధంగా చదివి తన తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించి విద్యార్థి లోకానికి మహిళా లోకానికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు తల్లిదండ్రులు చదివించడానికి ఆర్థిక వ్యయ ప్రయాసాలుఓర్చి కూతురు అభిరుచి మేరకు విద్యను అందించారని అన్నారు. పట్టుదల అంకితభావంతో కృషి చేయడం తో సంకల్పం ఉంటే సాధించలేనిది ఏమీ లేదనిసాహితినిరూపించిందని 14 గంటలు చదువుపై దృష్టి సారించి గ్రూప్ వన్ ర్యాంకు సాధించ టంఅభినంద నీయమన్నారు అనంతరం డిఎస్పీ లక్ష్మీ సాహితి మాట్లాడుతూ తాను పోటీ పరీక్షల్లో నెగ్గటానికి అమ్మానాన్నల కృషి వెన్ను దన్నుగా నిలవడం వల్లనే గ్రూప్ వన్ విజయం సాధించడానికి స్టేట్ సిలబస్ అయినా సిబిఎస్ సిలబస్ అయినా విజయ ప్రస్తానానికి దోహద పడిందన్నారు తాను ఏడో తరగతి వరకు వైరా మధు విద్యాలయంలో ఎనిమిదో తరగతి నుండి పదో తరగతి వరకు ఖమ్మం వీడిఓస్ కాలనీలో రేజోనేన్స్ ఇన్ఫో స్కూల్ ఇంటర్ ఖమ్మం నందు డిగ్రీని హైదరాబాదులో ఇంటిగ్రేటెడ్ కళాశాలలో ఎంఏ ను సోషయాలజీని ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశానని తెలిపారు డిగ్రీ నుంచే తాను పోటీ పరీక్షల పై అవగాహనతో చదివానని గ్రూప్ వన్ పోటీ పరీక్షలు డి.ఎస్.పి గా నియామకం పొందినని తెలిపారు. భవిష్యత్తులో సివిల్స్ ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నాను అని లక్ష్మీ సాహితి తెలిపారు ఈ సన్మాన కార్యక్రమం లో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు వైరా క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు గ్రేట్ విజన్ క్లబ్, సెక్రటరీ వైరా క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు గంగవరపు కిషన్ కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ వైస్ ప్రెసిడెంట్ ఏపూరి రాజారావు కన్యదారి హను మయమ్మ చింతోజు సీత దుర్భాకుల రాధిక కామేశ్వరి పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు కార్మికులను మోసం చేస్తున్నాయి

### –డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాస్




పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులను పట్టించుకోవడంలేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ విమర్శించారు. గురువారం పెనుబల్లి మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం గాయం తిరుపతిరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదన్నారు. బిజెపి ప్రభుత్వం జీరో ఎకౌంట్లు తీసుకోవాలని చెప్పి మోసం చేసిందని విమర్శించారు. జీరో అకౌంట్ లో డబ్బులు ఎప్పుడు వేస్తారో బిజెపి ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో పేదరికం తగ్గిందని అబద్దాలు చెబుతున్నారని అన్నారు. పేదరికం తగ్గాలంటే ప్రభుత్వం ఉపాధి అవకాశాలు, సొంత ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సహాయం చేయకపోగా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. ఇందిరమ్మ ఇంటి కోసం ఆశగా ఎదురు చూస్తున్న పేదలకు నిరాశే మిగిలిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేలో వ్యవసాయ కార్మికుల డేటా ప్రకారం అందరికీ ఒకేసారి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం పెనుబల్లి మండల కార్యదర్శి చెమట విశ్వనాథం కుంజా రాములు రాజినేని మంగమ్మ కర్రీ కృష్ణయ్య కలకోట వెంకటేశ్వర్లు రేసు పద్మ పోతేనే బుచ్చయ్య గొల్లమందల సరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయానికి భూమి కేటాయింపు

### –సీఎం రేవంత్ రెడ్డికి డీసీసీ కార్యాలయం కోసం మంత్రి తుమ్మల విన్నపం

### –స్థలం కేటాయింపుకు క్యాబినెట్ ఆమోదం

### –బుర్హాన్ పురంలోని ఎన్ఎస్పి సర్వేనెంబర్ 93 లో ఎకరం స్థలం కేటాయింపు

### –సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టికి మంత్రి తుమ్మల ధన్యవాదాలు



ఖమ్మం (సూర్య బ్యూరో): ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయానికి ప్రభుత్వ భూమి ఎకరం కేటాయిస్తూ క్యాబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఖమ్మం నగరంలో ఉన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పాత భవనం కావడం, అవసరాలకు అనుగుణంగా లేకపోవడంతో నూతన కార్యాలయం నిర్మాణం కోసం ప్రభుత్వ భూమి కేటాయింపు చేయాలని మంత్రి తుమ్మలకు డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ 21 ఫిబ్రవరి 2024 న వినతి పత్రం అందజేశారు. దీంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీఎం రేవంత్ రెడ్డి కి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం ఖమ్మం నగరంలోని బురాన్ పురం లో గల ఎన్ఎస్పి స్థలం సర్వేనెంబర్ 93 లో ప్రభుత్వ భూమి కేటాయిస్తూ మంత్రివర్గం ఆమోదం తెలిపారు. నూతన కార్యాలయం నిర్మాణానికి ఎన్.ఎస్పీ లో ఎకరం భూమి కేటాయింపు చేస్తూ నిర్ణయం తీసుకుంది. నూతన జిల్లా పార్టీ కార్యాలయం కోసం ప్రభుత్వ భూమి కేటాయింపు పట్ల సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క లకు మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆనందం వెల్లి విరుస్తుంది.

# డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

నీరు నిల్వ లేకుండా మురికి కాలువలు శుభ్రం చేపించిన కార్పొరేటర్ మాదూరి ప్రసాద్. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 39వ డివిజన్ లోని శుక్రవార పేట ఏరియాలో ఉన్న మురికికాలువల్లో చెత్త చెదారంతో పేరుకుపోయి దుర్వాసనతో డివిజన్ స్థానికులు బాధపడుతున్నారని తెలుసుకొని వెంటనే స్థానిక కార్పొరేటర్ మాదూరు ప్రసాద్ స్పందించి డివిజన్ జవాన్ మాట్లాడి పారిశుద్ధ్య కార్మికులతో మురికికాలువల్లో నిల్వగా ఉన్న నీరు ను తొలగించి స్థానిక కార్పొరేటర్ దగ్గర ఉండి శుభ్రం చేయించారు.. మురికి కాలువలను క్లీన్ చేయించిన కార్పొరేటర్, సానిటరీ కార్మికులు సహాయంతో పూడిక తీయించి, నీరు నిలిచిపోకుండా మురికి కాలువలో చెత్తాచెదరం వెయ్యకూడదని అన్నారు ఒకవేళ మురికి కాలువలో వేస్తే మాత్రం ఈగలు, దోమలు, కీటకాలు,వాలి వాటి వల్ల ప్రమాదం ఉంటుందని తెలిపారు.. మన ఇళ్ల మధ్యలో కూడా మురికి నీరు నిల్వ లేకుండా చూసుకొని ఇలాంటి అంటువ్యాధులు రాకుండా మన ఫ్యామిలీ ఆరోగ్యాన్ని కాపాడటానికి మరియు ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అన్నారు.అదేవిధంగా స్థానికలతో కార్పొరేటర్.మాట్లాడుతూ.. అంటురోగాల బారిన పడకుండా ఉండాలంటే డివిజన్ ప్రజలు పరిసరాలు పరి శుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని అన్నారు.

## ప్రధమ స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహాలు ఏర్పాటు చేయాలి

- వడ్డెరుల హక్కుల సాధనకై భారీ బహిరంగ సభలు జరపాలి
–రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ శ్రీ జరిపిటి జయపాల్ ఎత్తారి అత్తయ్య



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

వడ్డెర సంఘం లక్ష సాధనకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల పర్యటనలో భాగంగా గురువారం ఖమ్మం బైపాస్ రోడ్ శ్రీ జయ విలాసిని రియల్ ఎస్టేట్ ఆఫీస్ కి రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ శ్రీ జరిపిటి జయపాల్ ఎత్తారి అంతయ్య రావడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెరుల హక్కుల సాధనకై భారీ బహిరంగ సభలు జరపాలని అలాగే ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్ లో ప్రధమ స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహాలు ఏర్పాటు చేయాలని వడ్డెర సంఘం నాయకులకు విజ్ఞప్తి చేశారు . వడ్డెర్లందరూ ఐకమత్యంగా ఉండి కాంట్రాక్టులు మైనింగ్ పనులు వడ్డెర్లకు 15 పర్సెంట్ ఇవ్వాలని వడ్డెర సంఘం మైనింగ్ , కాంట్రాక్ట్ నాయకులు రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ శ్రీ జంపిటి జయపాల్ ను కోరారు . ఈ కార్యక్రమం లో జె వి డి చైర్మన్ అధినేత కుంచపు రాంబాబు , రాష్ట్ర వడ్డెర సంఘం గన్నుదెబ్బ అధ్యక్షులు ఎత్తరి అంతయ్య , వడ్డెర సంఘం జిల్లా నాయకులు కుంచపు వెంకటేశ్వర్లు , దేవళ్ళ వీరబాబు , వేరుపుల వెంకట్ ప్రసాద్ , కుమార్ , రాము , నరసయ్య , వీరభద్రం , వెంకన్న , గాంధీ , టీవీ రాజు తదితరులు పాల్గొన్నారు .

## ఖమ్మం ప్రొఫెసర్‌కి గౌరవ డాక్టరేట్....

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



కే.వి.నారాయణకు "ది రేటింగ్స్ ఆప్ ఆర్కే నారాయణ్ యాన్ ఎన్రిచ్మెంట్ ఆప్ ఇండియన్ ఇంగ్లీష్ అనే అంశంపై పరిశోధనకు గాను ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోనీ ప్రముఖ విశ్వవిద్యాలయం అయిన జె.యస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రకటించింది.....కే.వి. నారాయణ ప్రస్తుతం ఖమ్మంలో ఓ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంగ్లీష్ మరియు కమ్యూనికేషన్స్ స్కిల్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నాడు....సామాజిక సేవల్లో తనవంతుగా "కేంబ్రిడ్జ్ స్పోకెన్ ఇంగ్లీష్ ఇనిస్టిట్యూట్ సొంతంగా స్థాపించి ఎందరో పేద,మధ్యతరగతి విద్యార్థులను ఇంగ్లీషు భాషలో నిష్ణాతులనుచేసి దేశ,విదేశాల్లో కార్పొరేట్ ఉద్యోగాలు సాధించి తమ సత్తా చాటడంలో తాను చేసిన కృషి అమోఘమైనది....తాను పుట్టిపెరిగింది, ప్రాధమి విద్యాభ్యాసం గ్రామీణ వాతావరణంలో సాగినా,డిగ్రీ వరకు తెలుగు మీడియంలోనే విద్యను అభ్యసించినప్పటికీ ఇంగ్లీష్ భాషపై గణనీయమైన పట్టు సాధించడం ఖమ్మం జిల్లాకు గర్వకారణం....పేద,మధ్య తరగతి కుటుంబంలో పుట్టి,తన చదువుకు తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి సహకరించక పోయినా చదువు మీద ఉన్న ఇష్టంతో కష్టపడి చదువుకుని పలువురికి ఆదర్శంగా నిలిచాడు....కే.వి నారాయణకు గౌరవ డాక్టరేట్ రావడంతో తను పుట్టి పెరిగిన గ్రామం ఖమ్మం జిల్లా,బోనకల్ మండలం, ముష్టికుంట్ల గ్రామంలో ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు......

## దూసుకొస్తున్న వరుణుడు.. తెలంగాణలో రానున్న 3 రోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్ - సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. రాగ మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. నైరుతి బంగాళాఖాతం ప్రాంతంలో కొనసాగిన తీవ్ర అల్పపీడనం ఈ వర్షాలు కురువనున్నట్టు వాతావరణ శాఖ వెల్లడించింది.కొన్ని జిల్లాలో 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంగా ఈదురుగాలు కూడా వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. బుధవారం నైరుతి బంగాళాఖాతం ప్రాంతంలో కొనసాగిన తీవ్ర అల్పపీడనం వాయువ్య దిశలో కదిలి సాయంత్రం 17:30 గంటలకు ఉత్తర తమిళనాడు ప్రాంతంలో తీరాన్ని దాటింది. తదుపరి ఈ తీవ్ర అల్పపీడనం పశ్చిమ వాయువ్యదిశలో కదిలి బలహీనపడి అల్పపీడనంగా మారి ఈరోజు ఉదయం 05:30 గంటలకు ఉత్తర తమిళనాడు దాని సమీపంలోని దక్షిణ అంతర్గత కర్నాటక ప్రాంతానికి చేరుకుని ప్రస్తుతం ఇంచుమించు అదే ప్రాంతంలో కొనసాగుతోంది. ఈ అల్పపీడనానికి అనుబంధంగా ఉన్న ఉపరితల చక్రవాక ఆవర్తనం మధ్య ట్రోపోస్ఫిరిక్ ఎత్తువరకు కొనసాగుతోంది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్యదిశలో దక్షిణ కర్ణాటక మీదుగా కదిలి ఆగ్నేయ అరేబియన్ సముద్రంలోనికి ప్రవేశించే అవకాశం ఉంది. నిన్న దక్షిణ అండమాన్ సముద్ర ప్రాంతంలో కొనసాగుతున్న ఉపరితల చక్రవాక ఆవర్తనం ఈరోజు దక్షిణ అండమాన్ సముద్రానికి ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతం ప్రాంతంలో కొనసాగుతూ సగటు సముద్రమట్టం నుండి 5.8 కి మీ ఎత్తువరకు చేరుకుంది. దీని ప్రభావంతో శుక్రవారం 24 అక్టోబర్, 2025, నాటికి ఆగ్నేయ, దానికి ఆనుకుని ఉన్న తూర్పు మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో ఒక అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉంది. తదుపరి 24 గంటల్లో ఆ అల్పపీడనం మరింత బలపడే అవకాశం ఉంది. రాగల 3 రోజులకు వర్ష సూచన ఈ అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో గురు, శుక్ర, శనివారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలోని దక్షిణ, పశ్చిమ జిల్లాలలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులు కూడిన వర్షంతో పాటు 30 నుండి 40 కి.మీ వేగంతో ఈదురు గాలుల కూడా వీసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.




